# మానవ వికాస వేదిక 4వ రాష్ట్ర మహా సభలు

**2013 డిసెంబర్ 28, 29 తేదీలు, హ్యూమనిస్ట్ సెంటర్, బాట సింగారం, రంగారెడ్డి జిల్లా.**

## కార్యదర్శి నివేదిక

తేది: 28-12-2013

**మానవ వికాస వేదిక సభ్యులారా! శ్రేయోభిలాషులారా!**

ఇప్పుడు మనం 4వ రాష్ట్ర మహా సభలను జరుపుకుంటున్నాం. 2004 సెప్టెంబర్ 12న మన సంస్థను స్థాపించుకొని 2005 జనవరి 11, 12 తేదీలలో హైదరాబాదులో తొలి మహా సభను, 2008 జనవరి 12, 13 తేదీలలో రెండవ మహా సభను కరీంనగర్ జిల్లా గోదావరి ఖని లోను, మూడవ మహా సభలను 2010 డిసెంబర్ 25, 26 తేదీలలో ఇదే హ్యూమనిస్ట్ సెంటర్‌లోను జరుపుకున్నాం. ఈ పదేళ్ళలో మనం చేసింది ఎంత? సాధించింది ఎంత? అని. చూసుకుంటే మనకేమీ తృప్తి అనిపించక పోవచ్చుకానీ, మన భావాల ప్రభావాలు, మన కార్యాల ప్రచారాలు జనంలో భావ విప్లవ విత్తనాలుగా మొలకెత్తుతూ వారి జీవితాల్లో ఎంతో కొంత వివేకాన్ని పండిస్తున్నాయి. నిత్య జీవనంలో మార్పుకు దోహదపడుతున్నాయి. ఇది మరింతగా విస్తరించటానికి మన కృషిని ఇతోధికంగా కొనసాగించవలసి వుంది. ఈ ఉద్దేశ్యంతోనే మా.వి.వే కార్యకర్తలు, నాయకులు భవిష్యత్తులోకి అడుగుపెడుతున్న సందర్భంలో, ఈ మూడేళ్ళ కాలంలో మనం చేసిన కార్యక్రమాలను మననం చేసుకోవటానికి ఈ నివేదిక తోడ్పడాలని ఆశిస్తూ సమర్పిస్తున్నాను.

## 2011 జనవరి నుంచి డిసెంబరు వరకు మా.వి.వే. కార్యక్రమాలు

1. **2010 డిసెంబర్ 25, 26 :-** మా.వి.వే. 3వ రాష్ట్ర మహాసభలు, హ్యూమనిస్ట్ సెంటర్ ప్రారంభోత్సవం. హ్యూమనిస్ట్ సెంటర్‌ను మల్లాది సుబ్బమ్మగారు, మల్లాది సుబ్బమ్మ & రామ్మూర్తి సభాప్రాంగణాన్ని డా॥ పి.యం. భార్గవ, విగ్రహాలను చందనా చక్రవర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాబు గోగినేని, మురహరిరావు, డా॥ రోహిణీప్రసాద్, కొత్తపల్లి విల్సన్ మొదలగు వారితోపాటు పలువురు సోదర సంఘాల నాయకులు పాల్గొన్నారు.
2. **16.01.2011:-** విజయవాడ ప్రజాశక్తి నగర్‌లోని ప్రజాసాహితీ వేదిక ఆధ్వర్యంలో "త్రిపురనేని రామస్వామి 125వ జయంతి ఉత్సవం" మా.వి.వే తరపున సాంబశివరావు ప్రధానవక్త, దివి కుమార్ అధ్యత.
3. **18.01.2011:-** హైదరాబాద్ యన్.యస్.యస్. జర్నలిస్టుల కార్యాలయంలో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్. 'మకర జ్యోతి వాస్తవమా? కల్పితమా?' అన్న అంశంపై మా.వి.వే. నుండి సాంబశివరావు, కె.వి.ఆర్.లతోపాటు మిత్రులు రఘునందన్, బాబుగోగినేని, లక్ష్మణరెడ్డి, ఓ.సి. సంక్షేమసంఘం నుండి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.
4. **20.02.2011:-** గుంటూరు జిల్లా నూతక్కి గ్రామంలో డా॥ శ్రీనివాసుల రాఘవాచార్యుల సంస్మరణ సభ. భీమిరెడ్డి శివారెడ్డి అధ్యక్షత. మా.వి.వే. నాయకులు విక్రమ్, స్వరాజ్యలక్ష్మిలతోపాటు విజయవాడ వైద్యులు డా॥ జశ్వంతరావు, సి.హెచ్.నాగిరెడ్డి పాల్గొన్నారు.
5. **19.03.2011:-** హైదరాబాద్ ఇందిరా పార్కులో కులరక్కసి దిష్టిబొమ్మ దహనం. కె.యన్.పి.యస్., కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి, మానవతా సొసైటి, కుల నిర్మూలనా సంఘంతోపాటు మా.వి.వే నుండి యన్. విక్రమ్, కె.వి.ఆర్. పాల్గొన్నారు.
6. **29.04.2011:-** నల్గొండ జిల్లా సూర్యాపేటలో 'యువతకు మహిమల బండారం'పై శిక్షణ. మా.వి.వే నిర్వహణలో ఇ. చంద్రయ్య, ఆర్.యాకోబ్, బి.బి.షా, డి. హనుమంతరావు, రామ్మూర్తి మొదలగువారు శిక్షణ ఇచ్చారు.
7. **03.05.2011:-** హైదరాబాద్‌లోని జె.వి.వి. ఆఫీసు (ఖైరతాబాద్)లో 'భగవంతుని మరణం (సాయిబాబా మృతి)'పై రౌండ్ టేబుల్ సమావేశం. మా.వి.వే నుండి సాంబశివరావు, విక్రమ్, స్వరాజ్యలక్ష్మి, కె.వి.ఆర్.లతోపాటు సోదర సంఘాలనుండి గుమ్మా వీరన్న, టి.వి.రావు, రాజేంద్ర ప్రసాద్ మొదలగువారు పాల్గొన్నారు.
8. **29.05.2011:-** హైదరాబాదులోని ఎ.యస్.రావు నగర్‌లో ప్రముఖ కవి దుర్గానంద్ రచన 'సృజనకర్త శంకారావం' పుస్తకావిష్కరణ సభ. మా.వి.వే. నుండి డి. హనుమంతరావుతోపాటు డా॥ దేవరాజుమహారాజు, అద్దేపల్లి రాంమోహనరావు, వై.కామేశ్వరి, అంబికానంద్ మొదలగువారు పాల్గొన్నారు.
9. **29.05.2011:-** హైదరాబాద్ రవీంద్ర భారతిలో స్నేహ సేవాసమితి, డా॥ వై.వి. లక్ష్మీదేవి నేత్రనిధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'పర్యావరణం-పరిరక్షణ' అంశంపై మా.వి.వే. నుండి సాంబశివరావు ప్రధానవక్త. డా॥ సి.నారాయణరెడ్డి ముఖ్య అతిథి. ఆంధ్రప్రదేశ్ అటవీ అకాడమి డైరెక్టర్ జనరల్ సి.యస్. రామలక్ష్మి అధ్యక్షత.
10. **02.06.2011:-** ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ మండలం లింగాపూర్‌లో మానవవాద అధ్యయన తరగతులు. కడెం మండల ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాస్ అధ్యక్షత. ఉపాధ్యాయులు భీమయ్య, నర్సయ్య, పి. సత్తయ్య, మునీందర్‌రాజు, రామిరెడ్డి, నరసింహస్వామి, తుక్కారాం మొదలగువారితోపాటు యం.ఇ.ఓ. కొండయ్య పాల్గొన్నారు. మా.వి.వే. నాయకులు కె. పోచయ్య, యన్.కిషన్‌లతోపాటు సాంబశివరావు ప్రసంగించారు.
11. **15.06.2011:-** సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 11:52 గం. నుండి 3:32 గం. వరకు. హైదరాబాద్‌లోని యన్.టి.ఆర్. పార్కు ఎదుట మా.వి.వే. నాయకులు కె.వి.ఆర్. ఆధ్వర్యంలో 'గ్రహణ సమయంలో తిందాం' కార్యక్రమం. అన్ని టి.వి. ఛానల్స్ ప్రత్యక్ష ప్రసారం చేసాయి.
12. **04.07.2011:-** కేరళలోని అనంత పద్మనాభస్వామి గుడి సంపద ప్రజలకే చెందాలి అన్నందుకు ఫిరా నాయకులు కళానాథన్ ఇంటిపై దాడి. మా.వి.వే ఖండన.